


ఆకాశం నిర్మలంగా ఉన్నది. ఎక్కడ చూసినా వెన్నెలే. కపిలవస్తు నగరంలో రాజ భవనం మేడ మీద ఏడేళ్ళ పిల్లవాడు రాహులుడు చంద్రుణ్ణి అందుకుందామని చేతులు చాస్తున్నాడు. ఇంతలో తల్లి యశోధర అక్కడికి వచ్చింది. రాహులుడు అమ్మను చూచి అమ్మా! అమ్మా! ఓ కథ చెప్పూ" అన్నాడు

'ఎలాంటి కథ కావాలి?" అని ప్రశ్నించింది తల్లి.

"ఏదో! మంచికథ" అన్నాడు రాహులుడు.

"ఐతే విను. రోజులాగా మధ్య మధ్యలో ప్రశ్నించగూడదు."

"ఊఁ... అలాగే గబగబా చెప్పాలి మళ్ళీ నిద్ర వస్తుంది"

"ఒక పట్టణంలో ఒకరాజు. అతనికి నీ వలెనే ఒక చక్కని కొడుకు. ఆ కుర్రవానికి అతని నాన్న సకల విద్యలూ నేర్పించాడు" అని యశోధర అనగానే రాహులుడు—,

"ఐతే మా నాన్నెక్కడే నాకు సకల విద్యలూ నేర్పుతాడు గదా!" అన్నాడు

ఆ మాట విన్న యశోధర కనులలో నుండి కన్నీటి చుక్కలు ముత్యాలవలె ఒడిలో పడుకొనియున్న రాహులుని చెంపపై రాలినవి. రాహులుడు ఆమె ముఖాన్ని తేరిపార జూచాడు

"అమ్మా! అమ్మా! ఎందుకే ఏడుస్తున్నావు? మా నాన్న లేడూ? ఉంటే ఎక్కడున్నాడే? వెళ్ళి చూద్దాం చెప్పమ్మా" అన్నాడు.

యశోధర దుఃఖాన్ని దిగమ్రింగుకొని "నా చిట్టితండ్రీ! మీ నాన్న లేకేం! ఉన్నా రాయన ఎక్కడో తపస్సు

--- కె. సభా ---

చేసుకుంటున్నాడు." అన్నది "తపస్సంటే ఏమిటమ్మా? నాన్న ఎందుకు చేస్తున్నారా తపస్సు?" ప్రశ్నించాడు రాహులుడు లేచి కూర్చుని.

పూర్తిగా చెబితేగానీ పట్టు విడువడని తెలిసిపోయింది యశోధరకు. ఆమె రాహులుని మరీ దగ్గరగా చేరదీసుకొని "నీ కీ నాడు మీ నాన్నగారి కథనే చెబుతాను" అన్నది కన్నీటిని తుడుచుకొంటూ.

"చెప్పమ్మా....తొందరగా చెప్పవే" అన్నాడు రాహులుడు.

మీ అవ్వ మాయదేవి మహారాణి గారు సంతాన ప్రాప్తికోసం ఎన్నో వ్రతాలు సలిపినారు నోములు నోచినారు ఒకనాటి రాత్రి ఆమె కలలో ఒక ఏనుగు తామర పూదండను తొండంతో పట్టుకొని తనవైపు వస్తున్నట్లే కన్పించింది చూస్తుండగానే ఏనుగు ఆమెలోనే కలిసిపోయింది. మహారాణిగారు ఆ స్వప్న వృత్తాంతమును మీ తాతగారైన శుద్ధోధన మహారాజుగారికి తెలిపారు మహారాజుగారు అది శుభసూచకమని ఆనందించారు.

కొన్నాళ్ళకు మీ అవ్వగారు పుట్టింటికి ప్రయాణమయ్యారు. ఇప్పుడు కాస్తున్నదే వెన్నెల. ఇలాంటి పండు వెన్నెల ఆ నాడు పౌర్ణమి. ఆ వెన్నెలలో ఒక సాలవృక్షంవద్ద మీ తండ్రి గారు పుట్టారు. ఆ సమయంలో దేవతలు పుష్పవర్షం కురిశారు ఎండిపోయిన చెట్లు కూడా ఆనందంతో చిగురులెత్తినవి. కోకిలలు కమ్మని పాటలు పాడినవి. ప్రపంచమంతా ఆనందపడినది మీ నాయనకు సిద్ధార్థుడు అని పేరు పెట్టినారు రాజ్యమంతా ఉత్సవాలు జరిగినవి"

"బిడ్డలు పుట్టినప్పుడు ఉత్సవాలు చేస్తారా అమ్మా?" అన్నాడు రాహులుడు.

"అవునమ్మా. నీవు పుట్టినప్పుడు గూడా అలాంటి ఉత్సవాలే చేశారు. మీ నాన్నగారు "ఇతన్ని విజ్ఞానిగానైనా అవుతాడు. లేకుంటే రాజు కి రాజు గానైనా అవుతాడు" అని జ్యోతిష్కులు చెప్పారు."

"విజ్ఞాని అంటే ఎవరమ్మా" అని ప్రశ్నించాడు రాహులుడు.

"విజ్ఞానులంటే అన్నీ తెలిసినవాడు. వారికి ప్రపంచమంతా ఒక్కటే. మీ నాన్నగారు నువ్వు రాజు కావలెనని గాఢంగా కోరుకొన్నారు అందువలన వారికే కష్టమూ కలుగనివ్వకుండా పూలలో పెట్టి పెంచారు. చుట్టూ పూలచెట్లు... ఎక్కడ చూచినా ఆనందము. ఏ బాధను చూడకుండానే పెరిగి పెద్దవాడయ్యారు మీ నాన్నగారు"

"పెళ్ళైన తరువాత కొన్నాళ్ళ వరకు మీ నాన్నగారిలో ఎలాంటి మార్పు లేదు. నీవు పుట్టిన కొన్నాళ్ళకు ఏమైందో .." అని యశోధర ఒక్కక్షణం ఆలోచనలో పడింది.

"ఏమైంది. ఏం జరిగిందమ్మా?" ప్రశ్నించాడు రాహులుడు

"మీ నాన్నగారు ఒకరోజున నగర సంచారం చేయదలచుకున్నారు అలా రథంలో పోతున్నారు వెళుతూ వెళుతూ ఉండగా దారిలో ఒక ముసలాయన కన్పించాడు ప్రతి మనిషి ముసలివాడౌతాడన్న విషయం మీ నాన్నగారి కప్పుడే తెలిసింది"

'నేను కూడా ముసలివాడనై పోతానా అమ్మా?"

"ఏమో మళ్ళీ చెబుతాను అలాగే మరి కొంతదూరం వెళ్ళగా ఒక రోగి కన్పించాడు మరి కొంతదూరంలో...."

ఆ మరి కొంతదూరంలో....ఎవరు కన్పించారే?"

"ఒక చనిపోయిన మనిషి కన్పించాడు మనుష్యులు చచ్చిపోతారని మీ నాన్నగారు తెలుసుకొన్నారు."

"చచ్చిపోయి....ఎక్కడికి పోతారమ్మా మనుష్యులు?" అడిగాడు రాహులుడు.

"ఆ ....చచ్చిన మనుష్యులు ఎక్కడికి పోతారో మనకు తెలియదు. అది తెలుసుకొనడానికే మీ నాన్నగారు తపస్సు చేస్తున్నారు."

"ఐతే నాన్నగారు తెలుసుకొనివచ్చి మన కందరికీ చెబుతారుగదా!"

"వస్తారు....ఎప్పుడొచ్చి చెబుతారో తెలియదు."

"మళ్లీ ఏం జరిగిందమ్మా?"

"మీ నాన్నగారికి ఆలోచన పుట్టింది. మనిషి చనిపోతే ఏమవుతాడు? ఈ రోగాలు... ఈ దుఃఖాలు.... ఈ బాధలు....ఇవన్నీ ఎందుకు వస్తాయి. వీటిని తప్పించే మార్గమేదో తెలుసుకోవాలని అనుకొన్నారు. ఆ నాటి నుండీ ఆయన కదే ధ్యాస. ఒక నాటి రాత్రి...." యశోధర గొంతు మూగపోయింది. ఆమె దుఃఖాన్ని ఆపుకోవడానికి ప్రయత్నిస్తుందిగా—,

"ఏమమ్మా నిలిపేశావు? ఆ రాత్రి ఏమయ్యింది?" అన్నాడు రాహులుడు.

ఆమెకు దుఃఖం ఆగిందికాదు ఏమీ చెప్పలేక అటూ యిటూ చూచి అలానే దిండుపై ముఖాన్ని చేర్చి కన్నీటితో దిండును తడిపివేస్తున్నది. ఆ ప్రక్కనే


కోతి మార్కు నల్ల పళ్ళపొడి
స్థాపితము 1911




హైదరాబాద్ బ్రాంచి: సుల్తాన్ బజారు సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు
ఎదురుగా హైదరాబాద్ (దక్కన్).



"నాగరాజు ఇంద్ర సింహాసనము నాక్రమించుట (నాగార్జున శిల్పం)

ఉన్న దాసి రాహులుని చేరదీసి "అక్కడినుండీ ఆ కథను నేను చెబు తాను రా చిట్టీ" అన్నది.

రాహులుడు తల్లిని వదలిపోలేక అక్కడే కూర్చుని దాసిని చెప్ప మన్నాడు.

"ఆ రాత్రి మీ అమ్మగారు నిద్ర పోతున్నారు. నీవు కూడా నిద్రపోతు న్నావు. నేనూ నాతోపాటు ఉన్న వారంతా నిద్రపోయాము. మీ నాన్న గారు ఎవ్వరికీ చెప్పకుండా ఈ మేడ నుండి దిగి తిన్నగా ఛన్నుని లేపి ఒక గుఱ్ఱాన్ని తీసుకరమ్మన్నారు. అతడు అశ్వాన్ని సిద్ధం చేశాడు. నాయనగారు గుఱ్ఱంమీద పట్టణం దాటుకొన్నారు. ఛన్నునివద్ద రాజభూషణాలు ఒలిచి యిచ్చివేశారు. తన ఖడ్గంతో శిఖను కత్తిరించుకొని సర్వమూ పరిత్యజించి వెళ్ళిపోయారు."

"రాహులునికి దుఃఖం ముంచుకొని వచ్చింది. అమ్మ ఒడిలో పడుకొని "మా నాన్న ఎప్పుడొస్తాడమ్మా? ఎక్కడున్నాడో చెప్పవే. వెళ్ళి పిలుచుకొని వస్తా" నన్నాడు.

యశోధర పైకి లేచి దుఃఖాన్ని దిగ మ్రింగుకొని "అలాగే వెదుదువుగాని. మరి కొన్నాళ్ళు పోనీ....మీ నాన్న గారు ఇప్పుడు పిలిచినా రారు," అంటూ సముదాయించింది.

మరి కొన్నేళ్ళకు రాహులుడు పెద్ద వాడయ్యాడు. తండ్రి తపస్సువలన ఫలితంలేదని తెలిసి దీక్షతో జ్ఞానార్జనకై ప్రయత్నించినాడు. చివరకు పరిపూర్ణ జ్ఞానమును పొంది బుద్ధుడైనాడు ఆ మహానుభావుడు తన ధర్మబోధ చేస్తు న్నప్పుడు రాహులుడు దర్శనం చేసు కొన్నాడు. బుద్ధభగవానుని కందరూ సమానులే గదా! తన్ను ఆశ్రయించిన వారికి జ్ఞానబోధ చేసినట్లే కుమారునికి కూడా బోధన చేశాడు. రాహులుడు తన తండ్రి ధర్మసూత్రాల ప్రకారం జీవించినాడు. బుద్ధుడు చెప్పినట్లు మంచి మనస్సుతో మంచి తలంపులతో మంచి మాటలతో మంచి పనులతో ఇరుగు పొరుగును బాధించకుండా, మంచి స్నేహితులుగా బ్రతికినప్పుడే మానవులు బాగుపడగలరని రాహులుడు నలుగురికీ చెప్పి తాను కూడా అట్లే నడచుకొన్నాడు. ★